విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, జూలై 2023

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

విశాలాంధ్ర – డోన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని, మౌలిక సదుపాయాలు, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డోన్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మధుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ "గత ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద విద్యార్థుల కడుపులు కొట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేయడం దుర్మార్గపు చర్య అని వారు మండపడ్డారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ స్థాయి పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యా ర్థులు వస్తారని, వారిని దృష్టిలో పెట్టుకొని కళాశాలలో చదువుతున్న విద్యార్థు లకు మధ్యాహ్న భోజన పథకం యథావిధిగా కొనసాగిం చాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలనీ, విద్యార్థులకు మౌలిక సదుపాయాలను, తాగునీటి సమస్యలను పరిష్కరిం చాలని, మరుగుదొడ్లను కట్టించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్య నాయకులు మనోజ్, ధనుష్, శశిధర్ రెడ్డి, కిషోర్, కిషోర్ దేవరాజ్, దేవరాజు, శ్రీకాంత్ తదితర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి రోజా పర్యటన ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర – నందికొట్కూరు : పట్టణ మరియు పగిడ్యాల షాప్ ఆధ్వర్యంలో రూ.2.38 కోట్లతో నిర్మిం చిన ఇండోర్ స్టేడియాల ప్రారంభోత్సవానికి ఈనెల 15న శనివారం ఏపీ పర్యాటక, యువజన అభివృద్ధి శాఖ మంత్రి రోజా నందికొట్కూరు పర్యటనకు వస్తున్న సందర్భంగా బుధవారం ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రాణ స్నేహితులు అఖిలేష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి, జూపాడుబంగ్లా జడ్పీటీసి జగదీశ్వర్‌రెడ్డి, పగిడాల మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, యువ నాయకులు ఎక్కల దేవి చంద్ర మౌళి, నంద్యాల, కర్నూలు జిల్లా షాప్ కోఆర్డినేటర్లు పేరుమల్ల శ్రీనాథ్, స్వామి స్వామి దాసు రవికుమార్‌లు నందికొట్కూరు,పగిడ్యాలలో ఏర్పాట్లను పరిశీలించారు.

ఆర్టీసీ స్వీపర్ కార్మికులకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర – బనగానపల్లి : ఆర్టీసీ స్వీపర్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బనగానపల్లె మండలం కార్యదర్శి జి.కుళాయి స్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీ యూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ,డి శివ బాలకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ స్వీపర్ వర్కర్స్ కి పనిచేస్తున్న వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు. స్వీపర్స్ వర్కర్స్ కి కేవలం 5000 నుంచి 6000 వారికి వారి అకౌంట్లో జమవుతుందని, కానీ ఆ వేతనాలు ఎవరు వేస్తున్నారో కూడా తెలియని దుస్థితి ఏర్పడిందని తెలియజేశారు. జీవో నెంబర్ 549 ప్రకారం స్వీపర్స్ వర్కర్స్ కి 16000 వేల వేతనం చెల్లించాలని ఉంది.కానీ బనగానపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో పనిచేస్తున్నటువంటి స్వీపర్స్ వర్కర్స్‌కి అరకొర జీతం ఇస్తూ చేతులు దులుపుకుంటు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్టీసీ స్వీపర్స్ వర్కర్స్ కి వేతనాలు పెంచి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు కాంట్రాక్టు వర్కర్స్‌కి పర్మినెంట్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి, మరియమ్మ, మద్దమ్మ, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

వైసీపీలో భగ్గుమన్న వర్గ విభేదాలు ..!

విశాలాంధ్ర – మిడుతూరు : నియోజకవర్గంలో అధికార వైసీపీలో లోని ఇరు వర్గాలు ఉప్పు నిప్పుల కొనసాగుతున్నాయి. ఏ చిన్న సమస్య వెలుగులోకి వచ్చిన అధికార పార్టీలోని ఎమ్మెల్యే, షాప్ చైర్మన్ వర్గాల మధ్య వచ్చుగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో ఘర్షణలకు దిగుతు న్నాయి. అదే క్రమంలో నంద్యాల జిల్లా మిడుతూరు మండలంలోని తలముడిపి గ్రామంలో అధికార వైసీపీ నేతల మధ్య ఘర్షణ జరిగిన సంఘటనతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్థర్, షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గ మధ్య వర్గ విభేదాలు బగ్గుమన్నాయి. గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులలో అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ జరపాలని ఉన్నతాధికారులకు సిద్ధార్థ రెడ్డి వర్గానికి చెందిన వంగాల సీతారామరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. బుధవారం విచారణ నిమిత్తం గ్రామానికి వచ్చిన ఏ పీ ఓ జయంతి గ్రామ సచివాలయ ఆవరణంలో గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదు చేయడం కాదని నిరూపించాలని ఫీల్డ్ అసిస్టెంట్ బంధువులు వంగాల సీతారాంరెడ్డి పై వాగ్వాదానికి దిగారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు,సిద్ధార్థ రెడ్డి వర్గీయుడైన వంగాల సీతారామరెడ్డికి సపోర్ట్ చేయగా, ఎమ్మెల్యే ఆర్థర్ వర్గయులైన రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి అతని తండ్రి వంగాల సిద్ధారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ కు సపోర్ట్ చేశారు. ఇంతలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఘర్షణలో ఇరు వర్గాల వస్త్రాలు చినిగిపోగా, ఒకరినొకరు చెప్పులతో కొట్టుకున్నారు. జరుగుతున్న సంఘటనపై అధికారులు, గ్రామ ప్రజలు మిడుతూరు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్సై మారుతి శంకర్ తన సిబ్బందితో గ్రామాన్ని చేరుకొని ఇరువర్గా లు ఘర్షణ పడకుండా నిరోధించారు. ఇరువర్గాలను మిడుతూరు పోలీస్ స్టేషన్ కు తరలించి 30 మంది పై కేసు నమోదు చేశారు.

బాధ్యతలు చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర – డోన్ రూరల్ : టౌన్ నూ తన సీఐగా ప్రవీణ్ కుమార్ రూరల్ ఎస్ఐ గా సుధాకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించే సీఐ శేషయ్య, సురేష్ ఇతర ప్రాంతాలకు బదిలీ అయినందుకు గాను వారి స్థానాల లో ఇరువురు అయా పోలీస్ స్టేషన్ లలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు.

మోటార్ సైకిల్ ఢీ... వ్యక్తి మృతి

విశాలాంధ్ర – రుద్రవరం : మండలంలోని కొండ మాయ పల్లె గ్రామ సమీపంలో ఉన్న చర్చి సమీపంలో మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘట నలో పెద్ద పార్ల తాయన్న (67) అనే వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం గ్రామస్తుల వివరాల మేరకు గ్రామంలోని రాంనగర్ కు చెందిన తాయన్న గ్రామ సమీపంలోనీ రహదారి వెంట ఉన్న పంట బీడు భూములలో గేద దూడలను మేపుకుంటూ రోడ్డు దాటుతుండగా రుద్రవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఏపీ, 39 జి హెచ్ 43 97 నెంబర్ గల మోటార్ సైకిల్ పై సిరివెళ్ల వైపు వెళ్తూ అతివేగంగా వచ్చి ఆయనను ఢీకొట్టడంతో అక్కడికక్కడే తీవ్ర రక్త గాయాలతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు కుమార్తెలు ఉన్నారు. సంఘటన స్థలానికి రుద్రవరం పోలీసులు చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర – నంద్యాల : మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధు లపై అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ వైద్య, సంబ ంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సీజనల్ వ్యాధుల అప్రమత్తతపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభమైన నేపథ్యంలో త్రాగునీరు కలుషితమై మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు క్లోరినేట్ చేసిన తాగు నీటినే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 775 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులను ప్రతి నెల 5వ తేదీ, 20వ తేదీలలో శుభ్రపరచడంతో పాటు సంబంధిత తేదీలను బోర్డుపై ప్రదర్శించాలన్నారు.త్రాగునీటిని క్లోరినేట్ చేసి, నీటిని సరఫరా చేసిన సమయాలకు సంబ ంధించిన రిజిస్టర్, చేతిపం పులు, పైప్లైన్ లకు సంబంధించిన అస్సెస్ట్ రిజిస్టర్, ఓహెచ్ఆర్ఎస్ క్లీనింగ్ అమలు తేదీ రిజిస్టర్ తదితరాలను ఖచ్చితంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.డిఎంహెచ్వో డా. వెంకట రమణ, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్ల, ఆర్డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, అన్ని మండలాల వైద్యాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

శుద్ధ జల కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంట్ల గ్రామంలోని గంగుల ప్రతాప్ రెడ్డి కాలనీలో కోరమండల్ ఇంటర్నే షనల్ సంస్థ ఆధ్వర్యంలో శుద్ధ జల కేంద్రాన్ని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గంట వెంకటసుబ్బారెడ్డి ప్రారంభించారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు శుద్ధ జల కేంద్రం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయగా అందుకు అవసరమైన గదిని మహాలక్ష్మి సంస్థల అధినేత రంగేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధ జనాన్ని అందుబాటులో తెచ్చిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారికి రంగేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు లు హాజరయ్యారు. భాస్కర్ రెడ్డి, జయ గోపాల్ చిత్ర, డాక్టర్ వెంకటేశ్వర్లు, గోవిందరాజులు, ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, టెక్నికల్ ఏఈ నాగేంద్రప్రసాద్, శాస్త్రవేత్త మంజు నాథ్, ఆళ్లగడ్డ డీలర్ల సంఘం అధ్యక్షులు శివరామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉన్న వనరులను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర–డోన్ : పంచాయతీలో పరిధిలో ఉన్న ఉన్న వనరులను ఉపయోగించుకొని పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలని యు ఆర్ డి వరప్రసాద్ అన్నారు. బుధవారం డోన్ మం డల పరిధిలోని ఊడుములపాడులో పంచాయతీ భవనంలో చేపల చెరువు ను వేలాన్ని పంచాయతీ కార్యదర్శి రశ్మిత అధ్యక్షతన నిర్వహించారు. ఈఓ ఆర్డీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలోని ప్రజలు ఇంటి పన్ను, కొళాయి పన్నులు చెల్లించాల న్నారు. అదేవిధంగా పంచాయతీకి ఆదాయం వచ్చే వనరులపై అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు దృష్టి సారించాలన్నారు. గత ఏడాది 4.69లక్షల పలుకగా...గరిష్ఠంగా ఈ సంవత్సరం ఏడు లక్షల పైగా పలికింది. దత్తన గర్‌కు చెందిన కృష్ణమూర్తి గౌడ్ 7 లక్షల రూపాయలకు దక్షించుకున్నారు. సర్పంచ్ యు. రాధా ఎంపిటిసి సభ్యురాలు ,ఉపసర్పంచ్ ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవి,గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర – బనగానపల్లి : బనగానపల్లె మండల పరిషత్ కార్యాలయం లోని పొదుపు భవనంలో గురువారం ఉదయం 11గంటలకు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ మానస వీణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివరామయ్య తెలిపారు. ముఖ్యఅతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.ఆయా అధికారులు తమ నివేది కలతో,గ్రామాలసర్పంచులు,ఎంపీటీసీలు హాజరు కావాలని పేర్కొన్నారు.

కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా : రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్, హాస్టల్ కార్మికులకు 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేసి వారిని ప్రభుత్వం కాంట్రాక్టు లోకి మార్చాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం జూపాడు బంగ్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కార్మికుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గురుకుల పాఠశాలలో స్కావెంజర్స్ గా హాస్టల్ కార్మికులుగా మహిళలు విధులు నిర్వహిస్తున్నారని సెక్యూరిటీ గార్డ్ లుగా కూడా పనిచేస్తున్నారని వారికి పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ మేరకు వీరిని కాంట్రాక్టులోకి మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఆప్కాస్ పేరుతో లక్షలాదిమంది ఉద్యోగులను ప్రభుత్వం వేతనాలు పెంచకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తక్షణ మే రాష్ట్ర ప్రభుత్వం వీరికి పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మీదేవి , రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర – వెలుగోడు : మండలంలోని రేగడ గూడూరు 1,2 మరియు వేల్పనూరు రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాధికారి పవన్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. కౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డు లను వెంటనే ఇవ్వాలని, మట్టి నమూనాలను త్వరగా, సేకరించి ల్యాబ్ లకు పంపాలని రైతు భరోసా సిబ్బందిని ఆదేశించారు. వేల్పనూరు గ్రామంలోని రిటైల్ ఎరువుల దుకాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు స్వర్ణ, రూప, లక్ష్మీ ప్రసన్న, భవ్య పాల్గొన్నారు.

నాడు–నేడు పనుల పరిశీలన

విశాలాంధ్ర – చాగలమర్రి : మండలంలోని నగళ్ళపాడు,మద్దూరు గ్రామాల లోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను ఎంఈఓ న్యాంతుల్లా బుధ వారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. మద్దూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే బోజనం మెనూ ప్రకారం నాణ్యమైనది అందించాలని సూచించారు. హెచ్ఎంలు నరసింహ్మారెడ్డి,లలిత కుమారి,సిఆర్‌పి వెంకటనారాయణలు పాల్గొన్నారు.

పేకాట శిబిరం పై దాడి...ఐదు మంది పై కేసు

విశాలాంధ్ర – పాములపాడు : పేకాట శిబిరంపై దాడి చేసి ఐదు మంది పై కేసు నమోదు చేసిన సంఘటన మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో చోటుచేసుకుంది, ఎస్ఐ జి.అశోక్ వివరాల మేరకు తుమ్మ లూరు గ్రామంలోని గ్రామ సచివాలయం దగ్గర బుధవారం కొందరు పేకాట ఆడుతుండగా విషయం తెలుసుకున్న ఎస్సై అశోక్ తన పిలుపు సిబ్బందితో వెళ్లి పేకాట శిబిరంపై దాడి చేసి ఐదు మందిని అదుపులోకి తీసుకున్నారు, వారి నుండి 7150రూపాయలు పేక ముక్కలు స్వాధీనం చేసుకుని బోయ దుర్గయ్య,పింజరి మాసం,బస్తిపాడు వెంకటయ్య, వడ్ల భాస్కరాచారి, కుమ్మరి రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే లక్ష్యం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి, ఆళ్లగడ్డ కోఆర్డినేటర్ శంసుల్ హక్ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై రాజకీయ కక్ష సాధింపు నిరసనగా ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగటి లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపుమేరకు బుధవారం విజయవాడలోని ధర్నా చౌక్ లో సత్య గ్రహ మౌన దీక్ష కార్యక్రమంలో శంసుల్ హాక్ తో పాటు ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా, డిసిసి ఉపాధ్యక్షులు గంధం మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంసుల్ హాక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోలీసులను, న్యాయ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ నాయకుల మీద, ప్రతిపక్షాల మీద కేసులు పెట్టి అధికారం చలాయిస్తున్నదన్నారు. తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో ఎన్నో డ్రామాలాడిందని, అందరినీ మోసం చేసిందని విమర్శిం చారు.. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు,ఇంధనం ధరలు తదితర వాటితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు.. ప్రస్తుతం ఎన్నికల సమయం దగ్గరలో ఉంది కాబట్టి దేశంలోని ప్రజలను నాశనం చేసేందుకు యూనిఫాం సివిల్ కోడ్ తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఈ చట్టాన్ని అన్ని మతాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు.. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర – డోన్ : మండల పరిధిలోని కొత్త బురుజు గ్రామంలో త్రాగునీరు సమస్య చాలా తీవ్రంగా ఉందని సీపీఐ డోన్ మండల కార్యదర్శి సొంటి పులిశేఖర్, సహాయ కార్యదర్శి ఆర్. వరదరాజులు అన్నారు. బుధవారం కొత్తబురుజు గ్రామాన్ని పరిశీలించారు. మాట్లా డుతూ ప్రధానంగా గ్రామంలోకి త్రాగునీరు కోసం వేసిన బోర్ పక్కనే అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులు వేయడం వల్ల ఆ గ్రామానికి రావాల్సినటువంటి నీళ్లు ఆ బోర్ లో సక్రమంగా రావడం లేదన్నారు. గతంలో ఈ విధంగానే ఉంటే అధికారులు స్పందించి ఆ బోర్లను సీజ్ చేయడం కూడా జరిగిందన్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఆ బోర్లను వారి సొంత పొలాలకు వాడుకోవడం ద్వారా గ్రామానికి రావలసినటువంటి నీళ్లు రావడంలేదని గ్రామ స్తులు సీపీఐ నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎంపీడీ వో తెలియజేస్తూ ఈ గ్రామంలో నెలకొన్న త్రాగునీరు సమస్యను ఆ గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్నటువంటి త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు. సీపీఐ శాఖ కార్యదర్శి మల్లికార్జున, చిరంజీవి,సుంకన్న,రాముడు,విశ్వనాథ్, రాజశేఖర్, బాలకృష్ణ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా టిడిపి బస్సు యాత్ర

విశాలాంధ్ర – నంద్యాల : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి భూమా బ్రహ్మా నంద రెడ్డి ఆధ్వర్యంలో భూమా నివాసం నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి నంద్యాల నియోజకవర్గంలోని ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానంలో వినాయకుని గుడి, శివాలయం గుడ్లలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, చైతన్య రథం బస్సులో ఉమ్మడి జిల్లా నాయకులతో ప్రయాణించి గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన శకునాల దగ్గర ఉన్న నందమూరి నగర్ బ్రిడ్జ్, టిడ్ కో గృహాలు, ఎన్టీఆర్ షాధిఖాన, పంప్ హౌస్ లను టీడీపీ శ్రేణులతో కలిసి భూమా బ్రహ్మానంద రెడ్డి, మాండ్ర శివనంద రెడ్డి, లాయర్ రాంచంద్రరావులు సందర్శించి సెల్ఫీ తీసుకొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల పట్టణ, మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను భద్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర – ఉయ్యాలవాడ : జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పనులకు సంబంధించిన ఏడు రికార్డులను నమోదు చేసుకొని భద్రంగా ఉంచుకోవాలని ఏపీఓ రవి ప్రకాష్ సూచిం చారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టెక్ని కల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 1.60 లక్షల పని దినాలు టార్గెట్ కాగా ఇప్పటివరకు 1.11 లక్షల పని దినాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పండ్ల తోటల సాగుకు మండలానికి 75 ఎకరాలు కేటాయించగా సన్న,చిన్న కారు రైతుల నుండి 76.6 ఎకరాలనుసాగు చేసుకునేందుకు గుర్తించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



విశాలాంధ్ర – బనగానపల్లి : పట్టణంలోని ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని అవ్వుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ తిరుపాల్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన వారికి గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకుంటుడటం తో పాటు స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు ఎంత అమోఘం అని కొనియాడారు. రక్తదాన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అలాగే రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి,ముజీబ్, సాయి రాం,దాదాపీర్,రామక్రిష్ణ,సందీప్, మహమ్మద్,అత్తార్ ఆరిఫ్, జావీద్, శివ,నగేష్, జహీర్, సుదర్శన్ పాల్గొన్నారు.

కొలతల ప్రకారం ఉపాధి పనులు చేయాలి

విశాలాంధ్ర – పాములపాడు : ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉపాధి పనులను చేయాలని ఉపాధి పనుల శాఖ జిల్లా అంబుడ్స్ పర్సన్ అధికారి సురేంద్ర తెలిపారు, బుధవారం మండల పరిధిలోని చెలి మిల్ల, లింగాల గ్రామంలో ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు ముందుగా హార్టికల్చర్‌కు సంబంధించి కొబ్బరి మొక్కలు నాటుకునే గుంతల పనులను సందర్శి ంచారు అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ప్రకారం ఉపాధి పనులను చేయాలని దాని ప్రకారం ఖచ్చితమైన కూలీ నిర్దేశించబడుతుందని ఆయన తెలిపారు ఏవైనా సమస్యలు ఉంటే నాతో చెప్పాలని కోరారు ఈయన వెంట ఏపీవో విమలమ్మ,లింగాల చెలిమిళ్ళ గ్రామ ఎఫ్ఎలు, జెఈ, వీరన్న ఉన్నారు.

Change of Name

I PADARTI SANKARA RAO (old name) S/o PADARTI MALLAIAH SETTI, H. No. 7-325 1, Peram Bazar, MARKAPUR - 523316, Prakasam Dist. A. P. hereby state that I have changed my name PADARTI SANKARA RAO (old name) TO PADARTHI SANKAR RAO (new name) and known as PADARTHI SANKAR RAO.

వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

విశాలాంధ్ర – అవుక : రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి అని మండల తెలుగుదేశం యువనాయకుడు ఐ వి ఉగ్రసేనారెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర నేటికీ 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న మండలంలోని రామాపురం గ్రామంలో ఉగ్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని త్వరలోనే ప్రజలు ఈ ప్రభ త్వానికి చరమగీతం పాడాను న్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వానికి ప్రజలను పరిపాలించే హక్కు లేదని అన్నారు. తెలుగుదేశం ఎంపీటీసీ సభ్యుడు ఎస్ రామకృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఉప్పరి నాగరాజు,మద్దిలేటి తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పశుగ్రాస వారోత్సవాలు

విశాలాంధ్ర – చాగలమర్రి : మండలంలోని డి. కొత్తపల్లె గ్రామంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వరప్రసాద్ బుధవారం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సబ్సిడీ పోను రైతులకు రూ.115లకు పశుగ్రాస విత్త నాలను అందజేస్తామన్నారు.పాడి రైతులు పశు గ్రాసాన్ని సాగు చేసుకోవడం ఎంతో లాభదాయక మన్నారు. మండల పశువైద్యాధికారి సాయిబాబా ,రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, జూలై 2023

ఆగస్టు 1నుండి ప్లాస్టిక్ నిషేధం

విశాలాంధ్ర - కోడుమూరు : పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధానికి తమవంతు బాధ్యతగా ప్రజలందరూ సహకరించాలని జెడ్పిటిసి బరుసు రఘునాథరెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పట్టణంలోని కిరాణా, వస్త్ర దుకాణాలు, పండ్లు,కూరగాయలు,హెూటళ్ళు తదితర వ్యాపారస్తులతో ప్లాస్టిక్ నిషేధం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచ్ బి. భాగ్యరత్న అధ్యక్షత వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి బి రఘునాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో ఆగస్టు1 నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధానికి వ్యాపారస్తులంతా సహకరించి ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలన్నారు.ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఎవరైనా ఉల్లంఘిస్తే అటువంటి వారికి జరిమానా విధించి,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యనిర్వాహణాధికారి అజయ్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది సురేష్,వ్యాపారస్తులు బండ గోపాలకృష్ణ,నర్రా నాగేశ్వరరావు,జెకె కిరణ్ పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -హెూళగుంద : ఈనెల 14న జరుగు మహాపాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి పెద్ద హ్యాట మారెప్ప కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ వేదవతి ప్రాజెకుకు ఎనిమిది టీఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలని నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని ఆలూరు నియోజకవర్గంలో సాగునీరు ,త్రాగునీరు ఇవ్వాలంటూ అలాగే వేదవతి సాగునీటి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చాలన్నారు. ఈనెల 14న మండలంలోని ఎల్లార్తి బీజీహల్లి,చిన్నహట, హల గుందలో జరిగే మహాపాదయాత్రను విజయవ ంతం చేయాలన్నారు. ఈ పాదయాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు నభిరసూల్, కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, తదితరులు హాజరైతారరి పాదయాత్రను విద్యార్థులు,యువకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ కాలనీ సహకార దర్శి సలాం సాబ్,ట నాయకులు ఎంకప్ప ఇనాయతుల్ల ,నూరుల్లా,రైతు సంఘం నాయకుడు కృష్ణ,తదితరులు ఉన్నారు.

నిబద్ధత కలిగిన పాత్రికేయుడు నాగయ్య

విశాలాంధ్ర వెల్దుర్తి రూరల్ : ఏపీయూడబ్ల్యూజే క్రిష్ణగిరి మండల గౌరవ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, దివంగత కే.నాగయ్య నిబద్ధత కలిగిన పాత్రికేయుడని ఆయన ఆకస్మికంగా మృతి బాధాకరమని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులుగౌడ్, ఐజేయూ నాయకులు కె.నాగరాజులు కొనియాడారు. బుధవారం ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన వెల్దుర్తి పొదుపు భవన్‌లో నాగయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు. అంతకు ముందు నాగయ్య గృహానికి వెళ్లి కుమారున్ని, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అలాగే యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. నాగయ్య ను స్ఫూర్తిగా తీసుకొని జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేయాలని నేతలు సూచించడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణగిరి పాత్రికేయుల రహిమాన్, అనంతయ్య, వెల్దుర్తి పాత్రికేయులు ఈశ్వరయ్య, హనుమంతు ,రఫీ తదితరులు మాట్లాడుతూ నాగయ్య లేని లోటు తీర్చలేనిదన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలియచేస్తూ కుటుంబానికి సానుభూతిని, సంతాపం తెలియచేశారు.

రాష్ట్ర రైతు సంఘం ఎంపికపై హర్షం

విశాలాంధ్ర - మద్దికేర : మద్దికేర మండల పరిధిలోని ఎం అగ్రహారం గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు హనుమప్పను రాష్ట్ర రైతు సంఘం సభ్యుడిగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐతోనే గుర్తింపు వస్తుందని, నిరంతరం కృషి చేసే వాళ్ళని ఎప్పటికైనా గుర్తించి మంచి చేస్తారు. ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ ఉన్నటువంటి నన్ను అధిష్టానం గుర్తించి రాష్ట్రస్థాయిలోకి పంపిన మా పార్టీ అధినాయకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, రాష్ట్రస్థాయిలో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకునేలా వ్యవహరిస్తాను అన్నారు. ఈయనను మండల నాయకులు ప్రత్యేకంగా అభినందించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు కోదండరాముడు రామాంజనేయులు రంగస్వామి వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర - కోసిగి : దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్ అన్నారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో డిహెచ్‌పీఎస్ మండల సమితి సమావేశం ఓంకార స్వామి అధ్యక్షతన నిర్వహించారు..ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి ఎం. గోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు దళితుల మీద దాడులు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం దళితులకు రాజ్యాంగంలో ఏవైతే హక్కులున్నాయో వాటిని పూర్తిగా నీరుగారిచే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పటి నుంచి సుమారుగా 27 దళితులకు సంబంధించిన సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. ఇప్పటికైనా దళితుల సమస్యలు పరిష్కరించాలని, వారిపై జరుగుతున్న దాడులు అరికట్టాలని వారు కోరారు. లేనిపక్షంలో డిహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నాయకులు ఎం.రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్, డిహెచ్పిఎస్ నాయకులు ఈరన్న, నల్లన్న, కృష్ణ, తిక్కయ్య, రాజు, బాబు, వెంకన్న,నర్సప్ప, పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక : మండల అధ్యక్షులుగా బి. తిక్కయ్య ,మండల ప్రధాన కార్యదర్శిగా జుమ్మలదిన్నె రాజు, మండల ఉపాధ్యక్షులుగా కృష్ణ, నల్లన్న, వీరెష్ మండల సహాయ కార్యదర్శులుగా బాబు, రాజు, ఈరన్న, ఓంకార స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

రజకుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : రజకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోనే దొడగొండ గ్రామంలో స్థానిక రజకులతో కలిసి ఏపీ రజక ఉత్తిదారుల సమైక్య రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నేటికీ దుర్భర జీవితం సాగిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో అగ్రవర్ణాల పెత్తందారులు రజకుల పట్ల వివక్ష చూపుతున్నారని చెప్పారు. శ్రమకు తగిన మేరలు పెంచమని అడిగితే గ్రామ సాంఘిక బహిష్కరణలు, దాడులు, దౌర్జన్యాలు చేస్తూ అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో గతంలో ఇనాం భూములు ఇచ్చారని, నేడు భూములకు విలువ పెరగడం వల్ల అగ్రవర్ణ కులాలకు చెందినవారు రజకుల ఇనాం భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, జిఓ 363 ప్రకారం ధోబీఘాట్ స్థలాలను, చెరువులను, కుంటలను రజక వృత్తిదారులకే కేటాయించాలని కోరారు. ఈనెల 21వ తేదీన అనంతపురంలో జరుగు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సదస్సులో రజకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఈరన్న, ఓబులేసు, రవికుమార్, వెంకటేశు, పెద్ద వెంకటేశు, నరసింహులు, గీత కార్మికులు మల్లీ, సూరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం డివిజనల్ పంచాయతీ అధికారిణి నూర్జహాన్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇంటింటి సర్వే 18 పంచాయతీలకుగాను 6పంచాయతీల్లో సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగతా 12 పంచాయతీల్లో సర్వే జరుగుతుందని, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో భాగంగా గ్రామంలోని గ్రామ కంఠం, ఇళ్లు, రోడ్లు, డ్రైనేజీలను కొలతలు తీయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.ఇళ్ల కొలతలలో ఇంటి యజమానికి ఏవైనా సమస్యలు ఉంటే మొదటగా ఈఓఆర్డికి, మండల సర్వేయర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అక్కడ కూడా సమస్య తీరకపోతే రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత గ్రామ సభలు నిర్వహించి ఇళ్లకు సంబంధించిన కొలతలను చదివి వినిపించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ పేపర్ బ్యాగ్ దినోత్సవం

విశాలాంధ్ర - వెల్దుర్తి : జాతీయ పేపర్ బ్యాగ్ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు వెల్దుర్తి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కవితా బాయి ఆధ్వర్యంలో జూట్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు మనం పర్యావరణాన్ని కాపాడుకుంటే రేపటి తరాలకు మంచి చేసిన వాళ్ళమవుతామని ప్లాస్టిక్ బ్యాగులు ప్లాస్టిక్ సంచులు ప్లాస్టిక్ బాటిల్స్ ఎన్నో రకాల ప్లాస్టిక్ వస్తువుల్ని జీవితంలో నుంచి నిషేధించుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.. పర్యావరణ హితాన్ని కోరుకునేవారు కొంచెం ఇబ్బంది అయినా జ్యూట్ బ్యాగులను పేపర్ సంచుల్ని బట్ట సంచుల్ని వాడాలని ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి చాలా రోజులు పడుతుందని ఈ విషయం అందరికీ తెలిసి కూడా పాలీవినైల్ బ్యాగులను వాడడం దురదృష్టకరమని ఇక నుంచైనా మేలుకొని పేపర్ బ్యాగులను, జ్యూట్ బ్యాగులను, సంచి బ్యాగులను వాడుదామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కవిత బాయి, ప్రముఖ సినీ నటుడు లెక్చరర్ దీవాన్ వలి ,ఖాదర్ బాషా, గ్రంథాలయ సిబ్బంది బీబీ తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సెప్టెంబర్ నెల 15 నాటికి ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనులు, ప్రయారిటీ భవనల నిర్మాణాల అంశాల మీద మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత భవనాలకు సంబంధించిన నిర్మాణాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించారని కలెక్టర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 15నాటికి పెండింగ్ లో ఉన్న ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు ఈ అంశం మీద ఈరోజు సమీక్ష నిర్వహించుకొని, యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని పంచాయతీరాజ్ ఎస్ఈకి పంపించాలన్నారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి దేవనకొండ, కల్లూరు, కృష్ణగిరి, ఆస్పరి మండలాలలో ఉపాధి హామీ పని దినాల శాతాన్ని తక్కువ నమోదు చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పని దినాల శాతాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలు, ఎపిఓ లను కలెక్టర్ అదేశించారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ఉపాధి కల్పించడంలో,దివ్యాంగులకు ఉపాధి పనులు కల్పించడంలో పురోగతి సాధించాల న్నారు.ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికుల హాజరును తీసుకోవడంలో గూడూరు లాంటి మండలాలు 100 శాతం సాధిస్తుంటే క్రిష్ణగిరి, వెల్దుర్తి, నందవరం, దేవనకొండ మండ లాలు 70శాతం లోపల పురోగతి సాధించడం ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. మీరు తక్కువ శాతాన్ని నమోదు చేయడం వల్ల జిల్లా పురోగతిలో వెనుక పడుతుందని అన్నారు, సంబంధిత ఎపిఓ లు కార్మికుల హాజరు శాతంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ అథెంటిఫికేషన్ కి సంబంధించి పెద్దకడబూరు, ఆదోని మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించారని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి బ్లూ ఫ్రాగ్ యాప్ నందు పిట్టింగ్ అప్డేషన్ చేయడంలో కల్లూరు మండలం తక్కువ శాతంలో ఉందని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం,జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - కోడుమూరు : రైతులకు సరైన అనుమతులు లేని విత్తనాలు,

నకిలీ విత్తనాలను విక్రయిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డిఆర్సి ఏడిఏ వేదమణి హెచ్చరించారు. బుధవారం విత్తన దుకాణదారుల తనిఖీలలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ వేదమణి మండల వ్యవసాయ అధికారులు హేమలత,ఎం రవిప్రకాష్ లతో కలిసి పట్టణంలోని స్థానిక కిరణ్ హైబ్రిడ్ సీడ్స్,విశ్వజిత్ ట్రేడర్స్ విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు.ఈసందర్భంగా వేదమణి మాట్లాడుతూ రైతులకు అనుమతులున్న, నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సూచించారు.విత్తన దుకాణాలలో భాగంగా నిర్వహించిన తనిఖీలల్లో సరైన దస్త్రాలు లేని, అనుమతులు లేని విత్తనాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా దుకాణాల్లో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన రూ.38 లక్షల విలువచేసే విత్తనాలను గుర్తించి వాటి అమ్మకాల నిలుపుదల చేశామన్నారు. ఆయా కంపెనీల నుంచి విత్తనాలకు సంబంధించిన సరైన దస్త్రాలు పొంది,మండల వ్యవసాయ అధికారులకు చూపించిన తర్వాత అమ్మకాలకు అనుమతులు ఇస్తామన్నారు.నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు.

సి.బెళగల్ : ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపుల యజమానులు స్టాకులకు సంబంధించి అన్ని రికార్డులు తప్పనిసరిగా కచ్చితంగా ఉండాలని ఆయన మందుల షాపుల యజమాలను ఆదేశించారు. బుధవారం మండలంలోని వివిధ మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి విత్తన,మందుల స్టాక్ రిజిస్టర్ లను మరియు స్టాకు నిల్వలను ఆయన పరిశీలించి అనంతరం స్టాకులకు సంబంధించి పలు రికార్డులను తనిఖీ చేసి సరియైన పేపరు చూపకపోవడంతో విశ్వజిత్ ట్రేడర్స్ నందు 2,88940 రూపాయల విలువ చేసే విత్తనాలను స్టాఫ్‌సేల్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి షాపులలో డీలర్లు స్టాకు కు సంబంధించి ఖచ్చితమైన అన్ని వివరాలు ఉండే విధంగా చూసుకోవాలని ఆయన డీలర్లను ఆదేశించారు.వ్యవసాయ సిబ్బంది, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం రూరల్ : మండలంలోని ఐదు షాపులకు సంబంధించిన21.58 లక్షల విలువ గల పత్తి విత్తనాల అమ్మకాలను నిలిపి వేసినట్లు ప్రత్యేక అధికారి ఏ డి ఏ సంధ్యారాణి అన్నారు. బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని విత్తనాలు మరియు క్రిమిసంహారక మందుల దుకాణాలను తనిఖీ చేశారు. గ్రామంలోని రామలింగేశ్వర ఫెర్టిలైజర్స్, కిసాన్ మాల్, కోరమండల్, నాగేంద్రప్ప, రౌదూరు గ్రామంలోని రాజరాజేశ్వరి ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విత్తనాల నిల్వ నమోదు, మరియు క్రయవిక్రయ నమోదు సరిగా లేనందువలన11.42 క్వింటాళ్ళ విత్తనాలను విక్రయించకుండా నిలిపివేసినట్లు ఏడిఏ వివరించారు. విత్తనాలను అధిక ధరలకు అమ్మిన, నకిలీ విత్తనాలను అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు. క్రయవిక్రయ నమోదు పట్టికలను ఉండాలని విత్తనాల నమోదు కచ్చితంగా ఉండాలని సూచించారు. ఏఓరామకృష్ణ, కౌతాళం ఏవో శేషాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

హైవే రోడ్డు భూముల పరిశీలన

విశాలాంధ్ర - ఆదోని : ప్రభుత్వ భవనాలకు, హైవే రోడ్డు సంబంధించిన ల్యాండ్ అలినేషన్ (భూమి పరాయికరణ) భూములను ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ నారాపు రెడ్డి మౌర్య పరిశీలించారు. బుధవారం ఆదోని పట్టణంలోనీ ఆస్పరి రోడ్డులోని బైపాస్ రహదారి కి సంబంధించిన స్థల ప్రాంగణాన్ని, ఏమ్మిగనూరు రోడ్డు లోని ఎస్. కొండాపూర్ గ్రామ సమీపంలో ఆర్టీవో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కపటీ రోడ్డు, పౌర సరఫరాల గోడం, పెద్దకడబూరు మండలం హనుమపురం గ్రామ సమీపంలో పౌర సరఫరాల గోడం, కొరకు ప్రభుత్వ భవనాలు నిర్మించుటకు అధికారులు నివేదికల ప్రతిపాదనలు పంపిన స్థల ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలైన ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం, ఆదోని తహసిల్దార్ వారి కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తనిఖీ చేశారు. కార్యాలయంలో ప్రతి సెక్షన్,కంప్యూటర్ రూమ్, రికార్డు రూమ్ లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యాలయం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహసిల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ రజనీకాంత్ రెడ్డి, మండల సర్వేయర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల నర్సరీల తనిఖీ

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలోని కూరగాయల నర్సరీలను బుధవారం జిల్లా ఉద్యాన అధికారి విజయలక్ష్మి తనిఖీలను చేపట్టారు. మొదటగా రికార్డులను తనిఖీలు చేశారు. నర్సరీ యజమానులతో మాట్లాడుతూ నర్సరీలో కూరగాయల మొక్కలు కొన్న ప్రతి రైతుకు బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. ఉద్యానవన సహాయకులు పి. సాంబశివుడు, రైతులు, నర్సరీ యజమానులు, వెల్దుర్తి ఉద్యాన అధికారులు, పాల్గొన్నారు.

సమయానికి రాని బస్సు - ఇబ్బందుల్లో విద్యార్థినీయులు

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆరు గ్రామాలకు గాను వచ్చే ఒకే ఒక్క బస్సు సరైన సమయానికి రాకపోవడంతో ప్రయాణికులతో పాటు చదువుకునే విద్యార్థి విద్యార్థినియులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటన ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలో తలెత్తింది. వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా గుంతకల్లు ఆర్టిసి డిపో నుండి చిప్పగిరి, ఏరూరు, హాలహర్వి మండలం లోనే మల్లికార్జున పల్లి, కొక్కరచేడు, సిరగాపురం, గ్రామాలను కలుపుకొని దేగల హాల్ గ్రామంనకు ప్రతిరోజు ఉదయము సాయంత్రము బస్సు సర్వీసును నడుపుతున్నారు. అయితే సరైన సమయంలో బస్సు సర్వీసు నడవకపోవడంతో మండల కేంద్రమైన చిప్పగిరికి విద్యను అభ్యసించేందుకు గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని విద్యార్థునియులు తీవ్ర ఇబ్బందులు పాఠశాలలకు కళాశాలలకు చేరుకోవాల్సి వస్తుందని, కనుక ఆర్టీసీ డిపో మేనేజర్ గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు పై శ్రద్ధ ఉంచి సరైన సమయంలో బస్సు సర్వీస్ నడపాలని దేగల హాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ బుధవారం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఇందుకు ఆయన సమాధానం ఇస్తూ మా చేతిలో ఏమీ లేదు జిల్లా రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకొని వెళ్ళండి అని ఉచిత సలహా ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేగల హాల్ గ్రామంలోకి ఉదయం 9 గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు బస్ సర్వీసులు నడపాలని ఈ విషయంపై జిల్లా ఉన్న అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని ఆయన తెలియజేశారు.

చదవాలని ఉంది కానీ చదువు అందలేక పోతుంది

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని హెూన్నూరు గ్రామానికి చెందిన కురువ పంపన మహంకాలమ్మ మూడో సంతానమైన కురుబ శాంతమ్మకు చదవాలని ఆశ ఉన్నప్పటికీ చదువు అందలేకపోతుందని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని మనోవేదనకు గురయ్యారు .మండలంలో బాలికల అక్షరాస్యతా శాతం పూర్తిగా వెనకపోడిపోయినందున కేంద్ర ప్రభుత్వం మండలానికి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంజూరు చేసి బడి ఈడు పిల్లలకు అన్ని వసతులు కల్పించి విద్యాభివృద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన విద్యాలయంలో సీటు అందకపోవడంతో విద్యార్థి చదువుకు దూరమైంది .కురువ పంపన్న మహంకలమ్మలు ఉపాధి కోసం వ్యవసాయ కూలీ పనులు చేస్తూ పిల్లలను చదివిస్తున్నారు .గత సంవత్సరం విద్యార్థిని కురుబా శాంతమ్మ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సీటు అందుకుపోవడంతో ఒక సంవత్సరం చదువుకోలేకపోయింది అయితే మళ్లీ ఈ సంవత్సరం కూడా చదవాలని సంకల్పంతో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో దర ఖాస్తు చేసుకున్నప్పటికి సీటు రాక విద్యార్థిని శాంతమ్మకు నిరాశ కలిగింది . విద్యార్థిని తండ్రి కురువ పంపన్న మాట్లాడుతూ తన కూతురికి ఎంతో కష్టపడి చదివించాలని ఆశ ఉందని అయితే కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సీటు రాక పోవడంతో ఎంతో నిరాశ పడ్డామని ఆవేదన చెందారు. ఉన్నత చదువులు చదివించడానికి బాలికకు సరైన రవాణా సౌకర్యం లేదని హాళగుందకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు .తన కూతురుకు జిల్లా కలెక్టర్ ,పిఓ చర్యలు తీసుకుని హాళగుందా కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సీటు వచ్చేలా చూడాలని విద్యార్థిని తల్లిదండ్రులు పంపన్న ,మహంకలమ్మ విజ్ఞప్తి చేశారు. కొత్తగా వచ్చిన స్పెషలాఫీసర్ దివ్య భారతిని దృష్టికి తీసుకుపోగా నేను కొత్తగా వచ్చానని విద్యార్థిని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవాల న్నారు. విద్యాలయంలో సీట్లు కల్పించే హక్కు తమకు లేదని జిల్లా ఉన్నతాధికారుల అనుమతి మేరకే సీట్లు కేటాయించడం జరుగుతుందని సమాధానం ఇచ్చారు. విద్యార్థిని శాంతమ్మసీట్లుకోల్పోవడానికికారణాన్నివిచారిస్తాననిసిబ్బందితో చర్చిస్తానన్నారు.

శాశ్వత లోక్ అదాలత్ పై అవగాహన శిబిరం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీనివాస రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు, ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ న్యాయ సేవ సదన్‌లో అన్ని శాఖల అధికారులకు చట్టపరమైన అవగాహన శిబిరం నిర్వహించారు. కర్నూలులోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న ఈ శాశ్వత లోక్ అదాలత్ కు ప్రస్తుతం రిటైర్డ్ న్యాయమూర్తి ఎం.వెంకట హరినాథ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ ఇచ్చే తీర్పులు సుప్రీమ్ కోర్ట్ తీర్పులతో సమానంగా వుంటాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగి వున్న వారందరికి ఎలాంటి కోర్ట్ ఖర్చులు లేకుండా సత్వర న్యాయం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబడిన వ్యవస్థ పర్మనెంట్ లోక్ అదాలత్. ఇది రాష్ట్ర హై కోర్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడింది. ఇందులోని తీర్పు సుప్రీమ్ కోర్ట్ తీర్పుతో సమానం. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదు. ఈ వ్యవస్థ ద్వారా 10 ప్రజా ప్రయోజిత సేవ రంగాలకు సంబంధించిన సేవలలో లోపాల వలన కలుగు నష్టాలను విన్నవించి సంబంధించిన న్యాయం త్వరగా పొందవచ్చును.

రవాణా సేవలు : రోడ్డు, విమాన సేవలకు సంబందించి ప్రయాణికులు తరలింపు, సరుకుల రవాణా సేవలు. పోస్టల్, టెలిగ్రామ్, టెలిఫోన్ సేవలు. విద్యుత్, నీటి సరఫరా సేవలు ఏదేని సంస్థ ద్వారా అందించే సేవలు.మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీల సంబందించి : మురుగు నీటి కాల్వల నిర్వహణ మరియు ప్రజా పరిరక్షణ లాంటి సేవలు.ప్రజా ఆరోగ్యం, వైద్య చికిత్సా కేంద్రాలు: ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ సేవలు. భీమా సౌకర్యం: జీవిత భీమా, సాధారణ భీమాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవిత భీమా, వాహన, పంటల, గృహ భీమా మొదలగు సేవలు.బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు.

విద్య, విద్యాసంస్థలు : ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థల సేవలు.
స్థిరాస్తివ్యాపారం(రియల్ఎస్టేట్) : ప్లాట్స్, గృహ నిర్మాణ సేవలు.
పైన తెలుపబడిన రంగాలకు సంబంధించి ఎలాంటి సేవలో లోపంగానీ, నష్టంగానీ, అన్యాయంగానీ జరిగితే తక్షణమే పర్మనెంట్ లోక్ అదాలత్, కర్నూలు వారికీ వినతిపత్రంతో పాటు, తగిన ఆధారాలతో సమర్పించాలి. ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా అతి తక్కువ సమయంలో న్యాయం అందజేస్తారు. పూర్తి వివరాలకు కర్నూల్లోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయం (న్యాయ సేవ సదన్ యొక్క ఫస్ట్ ఫ్లోర్) వారిని సంప్రదించాలి.